TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

3.01.2015, TRC-CHARCHA:155

"HIGHER EDUCATION IN TELANGANA STATE - THE PRESENT STATUS"

Speakers: Chukka Ramaiah, Dr.K.MutyamReddy, Dr.Bhangya Bhukya, Prof.Adapa Satyanarayana, Dr.P.MadhusudhanReddy

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో **"తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య-ప్రస్తుత పరిస్థితి"** అనే అంశంపై 155వ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలుగా పాల్గొన్నవారు శ్రీ చుక్కా రామ్య, ప్రముఖ విద్యావేత్త, డా॥ భాంగ్యా భుక్యా, హిస్టరీ డిపార్ట్‌మెంట్, హైద్రాబాద్ యూనివర్సిటీ, ప్రొ॥ అడపా సత్యనారాయణ, (మాజీ)హెడ్ ఆఫ్ ది హిస్టరీ డిపార్ట్‌మెంట్, ఉస్మానియా యూనివర్సిటీ, డా॥ కె. ముత్యంరెడ్డి, రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్, (మాజీ) రిజిస్ట్రార్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ, నల్గొండ, ప్రొ॥ కె.మధుసూధనరెడ్డి, ఇంటర్ విద్యా జాక్, (మాజీ) ప్రిన్సిపల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్,ఉస్మానియా యూనివర్సిటీ.

**ఈ సందర్భంగా**

గురువు నుండి శిష్యునికి వచ్చేది విద్య అనుకుంటారు. కానీ గురు శిష్యుల మధ్య సంభాషణనే విద్య అని శ్రీ చుక్కా రామయ్య అభిప్రాయపడ్డారు. పిల్లవానికి ఒక పుస్తకమైతే గురువుకి 40 పుస్తకాలు ఉంటాయి. ఫలితాన్ని ఆలోచించక, నైపుణ్యాన్ని, కొత్త ఆలోచనలనీ పెంపొందించుకునేదే ఉన్నత విద్య. అందుకోసమే యూనివర్సిటీలు ఏర్పడ్డాయి. ముడిసరుకును వినియోగదారుని కోసం తయారు చేయడం సైన్స్ లక్ష్యంగా మారింది. 18వ శతాబ్ధంలో పరిశోధనల ద్వారా సామాన్యునికి ఏమి లాభమని ఆలోచన వచ్చింది. అందువలన టెక్నాలజీ ప్రతి రంగాన్నీ స్పృశించింది. జ్ఞానం అనేది యూనివర్సిటీలలో ప్రొఫెసర్ల నుంచి విద్యార్థులకు అందించటం వలన క్రొత్త వ్యవస్థను తయారు చేసుకోగలం. కార్పొరేట్ రంగం వచ్చిన తర్వాత యూనివర్సిటీలు కార్పొరేట్ రంగంలోకి వెళ్ళాయి. ప్రస్తుతం యూనివర్సిటీలన్నీ పేటెంట్ లా క్రింద నడుస్తున్నాయి. నాదేశ సమస్యలు గురించి, సమాజాన్ని చదివే విద్యార్థులు కావాలని నెహ్రూ ఆలోచించాడు. తెలంగాణ చిన్న రాష్ట్రమని అనుకుంటున్నారు. కానీ అనేక చిన్న దేశాలు పరిశోధనలు, విద్యా విధానాలను యూనివర్శిటీలద్వారా బలోపేతం చేసుకుని ప్రపంచంలో ముందుకు వెళుతున్నాయి. కాబట్టి తెలంగాణలో కూడా యూనివర్సిటీల అభివృద్ధి ద్వారా మనం కూడా ప్రపంచంలో నిలదొక్కుకోగలం.

ఉన్నత విద్యా వ్యవస్థలో ప్రభుత్వం పాత్ర చాలా అవసరం. తెలంగాణ ఉద్యమ కాలంలో రెండు రాష్ట్రాల నుండి యూనివర్సిటీలలో ఎక్కువగా ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు ఉన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ కులాల వారు తమ అస్థిత్వాన్ని కాపాడుకుంటామని వారి విద్యా ప్రమాణాలను మెరుగుపరచుకుంటామనే భావనతో ఉన్నారు. గ్రామాల నుంచి వచ్చే మొదటి తరం విద్యార్థులలో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వారు మెస్ బిల్లులు కూడా కట్టేటటువంటి పరిస్థితులలో లేరు. కాబట్టి యూనివర్సిటీలో చదివే ప్రతీ విద్యార్థికి ఉపకార వేతనాన్ని మంజూరు చేయాలని, దీనిద్వారా వారి విద్యా ప్రమాణాలు బాగుపడతాయి. 1948లో నిజాం చివరి రాజు ప్రభుత్వ

TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

రంగంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేశారు. కాబట్టి మన రాష్ట్రం ఏర్పడినందువలన ఆ సాంప్రదాయాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది. బడ్జెట్ కేటాయింపులలో కాకతీయ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీలకు అన్యాయం జరిగింది. కాబట్టి వచ్చే బడ్జెట్‌లో తెలంగాణ ప్రభుత్వం ఈ యూనివర్సిటీలకు ఇప్పటికంటే రెండింతల బడ్జెట్‌ను కేటాయించాలని కోరారు. దీని వలన విద్యార్థులు తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక బాధ్యత పోషించగలరని అభిప్రాయపడ్డారు.

ఉన్నత విద్యా వ్యవస్థలో ఎస్‌సి ఎస్‌టి బిసి మైనారిటీలపై కనిపించని వివక్ష ఉంటుంది. యూనివర్సిటీలకు అటానమీ అనేది ముఖ్యం . కాబట్టి ఉన్నత విద్యలో ప్రస్తుతమున్న పరిస్థితులకు అనుగుణంగా సమస్యలనుంచి బయటపడే విధంగా అటానమీని పునర్నిర్మించుకోవలసిన అవసరం ఉందన్నారు.

ఉన్నత విద్యా వ్యవస్థలో 20% మాత్రమే ఎయిడెడ్ వ్యవస్థలో ఉన్నాయి. మిగతా 80% కార్పొరేట్ రంగంలోకి వెళ్ళాయి. స్టేట్ కౌన్సిల్ అనేది సెట్స్ నిర్వహించే ఏజెన్సీగా మారిపోయింది. యూనివర్సిటీలలో చదవడానికి 96%మంది పేదలే దిక్కులేక వస్తున్నారు. విద్యార్థులకు హాస్టల్ నిర్వహణ యూనివర్సిటీలకు పెద్ద సమస్యగా మారింది. సరిపడా బడ్జెట్ కేటాయిస్తే విద్యార్థులకు నైపుణ్యమైన విద్యావసతులు కల్పించవచ్చు. స్కూల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్ మధ్య అనుసంధానం తప్పనిసరిగా ఉండాలి. స్కూలు విద్య సరిగా లేకపోతే ఉన్నత విద్య సరిగా అభ్యసించలేరు. యూనివర్సిటీలలో పరిశోధనా విభాగాలు సరిగా లేవు. పరిశోధనా విభాగం, బోధనా సిబ్బంది సరిపడా ఉంటేనే యూనివర్సిటీ నిలబడగలదు. ఉన్నత విద్యలో ఇంటర్మీడియట్ చాలా కీలకమైనది. ఎంసెట్ వలన విద్యార్థులు తీవ్ర వత్తిడికి లోనవుతున్నారు. ఎంసెట్ టెస్టుకు బదులు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని వక్తలు అభిప్రాయపడ్డారు. అన్ని ఉన్నత విద్యా వ్యవస్థలు హైద్రాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఉండటం వలన మిగతా జిల్లాల విద్యార్థులకు సరైన విద్య అందడం లేదు. జిల్లా స్థాయిలోనే అన్ని విద్యా ప్రమాణాలు కల్పించాలి. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క మహిళా యూనివర్సిటీకూడా లేదు. ముందుగా దీన్ని ఏర్పరచుకోవటంవలన మహిళలలో విద్యాశాతాన్ని పెంచవచ్చు. ఓపెన్ స్కూల్స్ ఏర్పాటు చేయటం వలన మహిళలు, ఆర్థిక ఇబ్బందుల వలన ఇంతకు ముందు చదువుకోనివారు చదువుకోగలరు. ప్రతి విద్యార్థికీ భాషాపరమైన నైపుణ్యాన్ని పెంపొందించాలి. తెలంగాణ ప్రభుత్వం ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ పై దృష్టి ఉంచినట్లుగానే హ్యూమన్ రిసోర్స్ పైనా ప్రత్యేక దృష్టి ఉంచాలి.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రిసోర్స్ సెంటర్ చైర్మన్ ఎం.వేదకుమార్, అశోక్‌రెడ్డి, డా॥ లింగమూర్తి, డా॥ కె వి అచ్చలపతి, ఇంద్రకాంత్, బాలాజీ, ప్రొ॥ శివారెడ్డి, కటికనేని విమల తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రిసోర్స్ సెంటర్**